జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 25 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :37 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అక్రమ కట్టడాలకు అడ్డేక్కడ




- చేవెళ్లలో నిబంధనలకు తూట్లు.. అధికారుల మౌనం
- రెసిడెన్షియల్ అనుమతులు.. కమర్షియల్ నిర్మాణాలు
- జీం2 పర్మిషన్.. జీం4 కట్టడం ఎలా సాధ్యం?
- సెట్‌బ్యాక్ లేకున్నా సాగుతున్న నిర్మాణాలు
- మున్సిపల్ యంత్రాంగం తీరుపై ప్రజల్లో అనుమానాలు



చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు ఒకలా తీసుకుని.. నిర్మాణాలు మరోలా చేపడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ అవసరాలకు భవనాలు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. భారీ నిర్మాణాలు బహిరంగంగానే సాగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

# వంతెనపై ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా!



**తాండూరు ఆగస్టు 24, ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని బస్‌స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే వంతెనపై రహదారి గోతులమయంగా మారడం తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వంతెనపై పలుచోట్ల పెద్ద గోతులు ఏర్పడి, వర్షం కురిసిన సమయంలో గోతుల్లో నీరు నిలవడంతో అవి కనిపించక వాహనదా రులు ప్రమాదాలకుగురయ్యే పరిస్థితి నెలకొంది.గోతులు ఏర్పడిన ప్రాంతాల్లో సంబం ధిత అధికారులు మట్టితో తాత్కాలికంగా పూడ్చివే యడం మినహా శాశ్వత మరమ్మత్తులు చేపట్టకపో వడంపై స్థానికులు, వాహన దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మట్టి కూడా వర్షానికి కొట్టుకుపోవడంతో సమస్య మళ్లీ మొదటికి వస్తోందని చెబుతున్నారు. ఈ రైల్వే వంతెన మీదుగా ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారి దెబ్బతినడంతో వాహనాలు గోతులను తప్పించేందుకు ఇరువైపులా వెళ్లాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గోతులు సరిగా కనిపించకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. వంతెనపై రహదారి దెబ్బతిన్న విషయం తెలిసినప్పటికీ అధికారులు తాత్కాలిక చర్యలకే పరిమితం కావడం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి రాకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఏమి కొనేటట్టు లేదు..! ఏమి తినేటట్టు లేదు..




- ఆకాశాన్నంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు..!
- కిలో 60 రూపాయలు దాటుతున్న చక్కర..!
- ఆదాయం తక్కువ.. వ్యయం ఎక్కువైతే ఎలా అని ప్రశ్నిస్తున్న మధ్యతరగతి ప్రజలు

# విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడాలి




- విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి
- ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ
- ఏబీవీపీ శంషాబాద్ శాఖ నూతన నగర కమిటీ ఎన్నిక
- శంషాబాద్ శాఖ నూతన నగర అధ్యక్షులుగా ఎర్ర విజయ్, నగర కార్యదర్శిగా బత్తుల భరత్ లు ఏకగ్రీవ ఎన్నిక

# MAN MISSING



Name: Rajendra Chaudhary
Age: 85 yrs
Missing Since: 29th July' 2026
(A missing case is registered at Balanagar police station, Cyberabad vide 516/2026)
(Last seen at Old airport road, Gouthamnagar, Ferozguda)
If found please call:
9849536796/9542006514/7970963123

# విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడాలి

విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి
ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ
ఏబీవీపీ శంషాబాద్ శాఖ నూతన నగర కమిటీ ఎన్నిక
శంషాబాద్ శాఖ నూతన నగర అధ్యక్షులుగా ఎర్ర విజయ్, నగర కార్యదర్శిగా బత్తుల భరత్ లు ఏకగ్రీవ ఎన్నిక






**రాజేంద్రనగర్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడాలని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని అకాంప్లిష్ అకాడమీలో నగర మహాసభను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ అనంతరం శంషాబాద్ శాఖ నూతన నగర కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశసేవను తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని, జాతీయ పునర్నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు సమాజంలో జాతీయ భావాలను పెంపొందించడం, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడం కోసం ఏబీవీపీ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
విద్యార్థులు విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని, అదే సమయంలో సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ దేశ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. జాతీయ భావాలతో కూడిన యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఏబీవీపీ మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.
అనంతరంశంషాబాద్ శాఖ నూతన నగర కమిటీని ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా నూతన నగర అధ్యక్షులుగా ఎర్ర విజయ్, నగర కార్యదర్శిగా బత్తుల భరత్,నగర ఉపాధ్యక్షులుగా క్రిష్,వేణు,మనీష్, సౌమ్య నగర సంయుక్త కార్యదర్శులుగా తరుణ్, వెంకటేష్,రోహిత్,పవన్, జశ్వంత్ మహిళా కన్వీనర్ కో కన్వీనర్గా పూజ,నిర్మల్, భవ్యశ్రీ,ఎస్ఎఫ్డీ కరీంనగర్ గా రాష్ట్ర పాల్, కో కన్వీనర్ గా కృష్ణ,ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా శివ, కో కన్వీనర్లు గా విజయ్, బాలు,ప్రదీప్, కళామంచ్ కన్వీనర్ గా రాజకుమారి, కో కన్వీనర్ గా మణికంఠ,మిషన్ సాహసి కన్వీనర్ గా ప్రీతి,కో కన్వీనర్లు గా లక్ష్మీ,ఖేల్ కన్వీనర్ గా చైతన్య, కృష్ణ,సోషల్ మీడియా రఘు, విద్యార్థి శక్తి, సుశాంక్,నితిన్, కార్యవర్గ సభ్యులు అరుణ్,శశి,విశాల్, చరణ్,శ్రీకాంత్,మీన, వైశాలి,కౌశిక్, సింధు,సూర్య, అఖిల్, నంద, యశ్వంత్, వైష్ణవి,ప్రణవి,చరణ్,శ్రీనివాస్, స్పందన ,మనీషా, కీర్తి లను ఎన్నుకున్నవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి మరియు ఏబీవీపీ ఆశయాల సాధనకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శంషాబాద్ ప్రాంతంలో విద్యార్థి సమస్యలపై మరింత బలంగా పోరాటాలు నిర్వహించి విద్యార్థులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో శంషాబాద్‌లో ఏబీవీపీని మరింత బలోపేతం చేస్తూ, పెద్ద సంఖ్యలో విద్యార్థులను సంఘంలో భాగస్వాములను చేసి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ ప్రదీప్, జిల్లా కన్వీనర్ పవన్, నగర సంఘటన కార్యదర్శి పరశురాం, స్టేట్ గర్ల్స్ కో కన్వీనర్ మేఘన, తదితరులు విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎంసి కమిషనర్ జి సృజన





**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ సోమవారం నిర్వహించిన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ ప్రజలతో నేరుగా సమావేశమై వారి వినతులను స్వీకరించి, ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 47 వినతులు నమోదయ్యాయి. టౌన్ ప్లానింగ్ -- 38,ఇంజినీరింగ్ -- 6,ల్యాండ్ అక్విజిషన్ -- 1,శానిటేషన్ -- 1, అర్బన్ బయోడైవర్సిటీ -- 1,ప్రతి వినతికి ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ కేటాయించారు. ఆన్‌లైన్ ట్రాకింగ్ సదుపాయం ద్వారా ప్రజలు తమ వినతి స్థితి మరియు పురోగతిని తెలుసుకునే అవకాశం కల్పించారు. ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖలు పరిశీలించి, నిర్దేశిత గడువులోగా సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ మరింత బలోపేతం



హైదరాబాద్: పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ తెలంగాణలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ హైదరాబాద్‌లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. నగరంలోని పెట్టుబడిదారులు మరియు భాగస్వాములకు ఐదేళ్లకు పైగా సేవలందించిన ప్రస్తుత శాఖ స్థానంలో ఈ కొత్త కార్యాలయం సోమాజిగూడలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యాలయం ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్ గా, అలాగే పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ పథకాలకు సంబంధించిన లావాదేవీల కోసం అధికారిక పాయింట్ ఆఫ్ యాక్సెప్టెన్స్ గా శుక్రవారం, 21 ఆగస్టు 2026 నుంచి పనిచేస్తుంది. కొత్త కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా పెట్టుబడిదారులు మరియు పంపిణీ భాగస్వాములతో ఫండ్‌కు ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ఈ ప్రాంతంలో మరింత సులభమైన సేవలు మరియు సహాయాన్ని అందించేందుకు ఫండ్ చేస్తున్న నిరంతర ప్రయత్నాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ శ్రీ సంజయ్ ష్రాఫ్, ఇతర సహచరులతో కలిసి ఈ శాఖను ప్రారంభించారు.

# 48 ఏళ్ల తర్వాత కలిసిన దుండిగల్ పాఠశాల పూర్వ విద్యార్థులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 24(ప్రజా జ్యోతి )** 1977-78 బ్యాచ్కు చెందిన దుండిగల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో, మేడ్చల్ జిల్లా చదువుకున్నటువంటి విద్యార్థులము, సూరారం లో ఉన్న నార్త్ సిటీ హైస్కూల్లో,48 , 49ఏళ్ల తర్వాత, కలుసుకోవడం ఆనందదాయకం, మా క్లాసులో 22 మంది విద్యార్థులు ఉండేది అందులో ఐ దు గురు స్నేహితులు స్వర్గస్తులైనారు,,కిషన్ రావు, చక్రధర్, మైమూత్, కృష్ణ, బలరాం, వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది, ఈ యొక్క సమావేశానికి 11 మంది విద్యార్థులను హాజరై అప్పుడు ఇద్దరే టెన్త్ క్లాస్ పాస్ అవ్వడం జరిగింది వారిలో ఒకరు శ్రీనివాస్, ప్రభుత్వ ఉద్యోగం న్ ఎఫ్ సి లో,ఒకరు డాక్టర్ మోహన్, (ఎం బి బి ఎస్ ) ప్రభుత్వ డాక్టర్ గా ఒకతను కొండల్ రెడ్డి,ఆర్ అండ్ బి లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయినారు ఇందులో ముఖ్యంగా మేము 10వ తరగతి ఫెయిల్ అయిన వ్యాపారం చేస్తూ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ,మా యొక్క పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో సెటిల్ అవ్వడం మా అందరికీ ఆనందదాయకం ఇందులో ఒక ఐదుగురు మాత్రమే అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు, పోలీస్ సురేందర్ రెడ్డి, కుమార్ గౌడ్, పద్మారావు, రామకృష్ణారెడ్డి, మొదలగువారు, ఈ సందర్భంగా, రవీందర్ కుమారుడు, కోల శ్రీకాంత్ ( సివిల్ ఇంజనీర్,) తమ్ముడు వెంకటేష్ కుమారుడు కోలా అరవిద్ ( డ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్, )ఇక్కడికి వచ్చిన అందరికీ శాలువతో సన్మానం జరపడం, ఆనందదాయకం, అప్పటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని నవ్వుకో వడం, మునుముందు సీనియర్ సిటిజియన్ అయిన మనం ఆరు నెలలకు ఒకసారి కలుసుకోవాలని, రాని వారిని కూడా ఆరోజు వచ్చే విధంగా అందరం కృషి చేయాలని ఇటువంటి సందర్భం వేలరూపాయలు పెట్టిన దొరకదని తీర్మానించుకోవడం జరిగింది వచ్చే సమావేశం మేము చదువుకున్న పాఠశాల దుండిగల్లో, జరుపుకోవాలని తీర్మానించుకున్నాం ఎన్ని ఏళ్ల తర్వాత మొదటిసారిగా సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నాం, డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మనుమలు మనుమరాళ్లను మంచి చదువులు చదివించాలని కోరడం జరిగింది కొండల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని అన్నారు, సత్తిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో పాల్గొనాలని వ్యాపారం చేయాలని అన్నారు, శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రవీందర్ , శేఖర్, కొండల్ రెడ్డి ధన్యవాదాలు తెలియపరిచారు రాజేశ్వరరావు మాట్లాడుతూ, నేను మెడికల్ షాప్ నడిపిస్తున్నాను, ఉద్యోగాల కన్నా వ్యాపారం మిన్న అన్నారు, రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మనమంతా చదువులో వెనుకబడి ఉన్న సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాం వ్యాపారపరంగా ఉద్యోగపరంగా వ్యవసాయపరంగా నిలదీప్పుకొని మన పిల్లలను ఉన్నదా చదువులు చదివించడం చాలా చాలా ఆనందదాయకం కొందరి పిల్లలు విదేశాల్లో ఉన్నారంటే , తల్లిదండ్రులు చదువు చెప్పిన గురువుల యొక్క ఆశీర్వాదం అని మనం గ్రహించాలిఅని, నేను ఇప్పటికీ మా అమ్మ నాన్నవద్దనే ఉన్నానని,చెప్పడం జరిగింది

# మాదాపూర్ అన్ అకాడమీ కాలేజీ ఫ్రెషర్స్ వేడుకల్లో

పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్







**శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** కేవలం మార్కులపైనే దృష్టి పెట్టకుండా, మంచి కమ్యూనికేషన్ నేర్చుకుంటూ,టెక్నాలజీని తెలివిగా ఉపయోగిస్తూ,ఎప్పుడూ కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తితో ఉండాలని విద్యార్థిని,విద్యార్థులకు సూచించిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.మాదాపూర్ అన్ అకాడమీ కాలేజీ ఆధ్వర్యంలో ఆశ్రయ్ కన్వెన్షన్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఏపీ డీజీపీ నందూరి సాంబశివరావు,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పిల్లలు ప్రస్తుత సమాజంలో జెన్ జీ యుగం నడుస్తుందని దాన్ని అనుసరిస్తూ ముందుకు సాగాలని అలాగే కఠినమైన సవాళ్లు ఎదురైనపుడు మన సామర్థ్యం ఏంటో బయట పడుతుందన్నారు,ఏఐ సోషల్ మీడియా ను అవసరం ఉన్నంత మేరకే ఉపయోగించండి,ఫోన్ వాడండి కానీ అది మిమ్మల్ని బానిస చేసుకునేలా వాడొద్దు అని అన్నారు,మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో ఇప్పుడే ఖచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం లేదని,కొత్త విషయాలను అన్వేషిస్తు, నేర్చుకోవాలని,కేవలం మార్కుల పైనే దృష్టి పెట్టకుండా,మంచి కమ్యూనికేషన్ నేర్చుకోవాలని సూచించారు,మీ మొదటి అధ్యాయం ముగిసిందని,మీ అసలైన ప్రయాణం ఇప్పుడు ప్రారంభమవుతోందని అన్నారు, మీపై మీకు నమ్మకం కోల్పోకుండా,మీ కలలను నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తూ, ఎప్పుడూ కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తితో ఉండాలని సూచించారు,ఈ కార్యక్రమం లో ఫౌండర్-చైర్మన్ రమణ భూపతి,డైరెక్టర్ కృష్ణ,సీతా రామాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి,సాహిల, శాంతి, జలదుర్గం, జనార్ధన్ రావు,లక్ష్మీ నారాయణ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక మోదీ ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కండి: అంబటి కృష్ణమూర్తి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 24(ప్రజా జ్యోతి )** కార్మిక వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వానికి పైకార్మిక వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వానికి పై యుద్ధానికి సిద్ధం కండి కార్మిక వాడలో ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి పిలుపు జీడిమెట్ల ఆసియా ఖండంలో పెద్దదైన జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కోరు కమిటీ విస్తృత మావేశం జీడిమెట్ల పారిశ్రామికవాడలో తె లంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ ఎన్ టి సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్రం కన్నా ముందు 80 సంవత్సరాల క్రితం కార్మిక పక్షాన నిలబడి పోరాడిన కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి అని అన్నారు ప్రభుత్వంతో పోరాడి అనేక కార్మిక చట్టాలను సాధిస్తే బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు భాగాలుగా విభజించి కార్పొరేట్ సంస్థల కొమ్ముకాస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలు 12 గంటల పని ధినాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే బిహెచ్ఇఎల్ హెచ్ఎంటి హెచ్ ఏ ఎల్ డి ఆర్ డి ఓ ఎల్ఐసి బొగ్గు గనులు రక్షణ శాఖ కూడా ప్రైవేటు పరం చేస్తున్న మోడీకి పై భారత జాతీయ కార్మిక సంఘం ఐక్యంగా పోరాడి యుద్ధం ప్రకటించి హక్కుల సాధనకై సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఆసియా ఖండంలో పెద్దదైన జీడిమెట్ల పారిశ్రామిక వాడనుండి మోడీకి వ్యతిరేకంగా ప్రచార యుద్ధం సమరభేరి మోగిస్తున్నానని కార్మికులు సిద్ధం కావాలని జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను ప్రధాన కార్యదర్శి గుడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక వాడలలో ప్రచార నిర్వహించి కార్మికులను చైతన్య పరుస్తామని బిజెపి ప్రభుత్వ కార్మిక విధానాలపై పోరాటానికి కార్మికుల సిద్ధం చేస్తామని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగాలని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కార్మిక సైన్యం కదం తొక్కను ఉందని అన్నారు కోరు కమిటీ సూచనలు మేరకు నూతన నాయకత్వాన్ని నియమాక పత్రాలు జాతీయ ఉపాధ్యక్షులుగా పుట్ట నరేందర్ కుమార్ ప్రకటించారు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ న్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ ఐ ఎన్ టి సి కుత్బుల్లాపూర్ అధ్యక్షులు హెచ్ఎంటి కృష్ణ గౌడ్ నేషనల్ ఆర్గనైజ్ సెక్రెటరీ నడిమింటి నాగరాజు చాంద్ పాషా మహిళా అచ్చమ్మ జ్యోతి ప్రసాద్ మహిళలు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై పోరుకు సిద్ధమని ప్రకటించారు

# ఘనంగా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి )** సూరారం మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి డివిజన్ నాయకులు పొచేటి బిక్షపతి, బూర్గుబావి వెంకటరమణ, బొబ్బిలి భాగిరెడ్డి, శివ, మణికంఠ రియల్ ఎస్టేట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి:

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ్ చందర్ రావు

నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రెండు రోజుల నిరాహార దీక్ష



**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు చేపట్టిన 2 రోజుల నిరాహార దీక్షకు మద్దతుగా తరలి వస్తున్న విద్యార్థులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , చందానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు రాజు యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల ఊరేగింపు లు ప్రశాంతంగా ముగింపు



**ఉప్పల్,ఆగస్టు24(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల ఊరేగింపులు ప్రశాంతంగా ముగిశాయి. బోడుప్పల్‌లో సుమారు 10,000 మంది భక్తులు పాల్గొనగా,మెడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది,ఏఆర్,ట్రాఫిక్ ఎస్ఓటీ సిబ్బంది సమన్వయం తో బందోబస్తు విజయవంతం గా నిర్వహించారు. జవహర్‌నగర్ పీఎస్ పరిధిలోని బాలాజీనగర్, యాప్రాల్, బేగంపేట్ పీఎస్ పరిధిలోని అన్నానగర్, అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్ పరిధిలోని 11 గ్రామాల్లో బోనాల ఊరేగింపు లు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతం గా ముగిశాయి. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, సమన్వయం తో బందోబస్తు నిర్వహించిన మల్కాజిగిరి పోలీసులు.

# శివాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

శివాజీ నగర్ కాలనీ అధ్యక్షులుగా ఎస్ న్ రెడ్డి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో శివాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23.8.26 నాడు కాలనీ సర్వసభ్య సమావేశం జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో కాలనీ యొక్క అభివృద్ధి పనులు నిర్వహించుటకు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది కాలనీ మెంబర్స్ సహకారంతో అధ్యక్షులుగా ఎస్ ఎన్ రెడ్డి, అధ్యక్షులుగా రాములు, జనరల్ సెక్రెటరీగా సిహెచ్ రామస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి రామస్వామి గౌడ్,వైస్ ప్రెసిడెంట్ గా మల్లేష్ యాదవ్, క్యాషియర్లుగా శివ మరియు అరవింద్ గార్లు ఇంకా ఇతర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది కాలనీవాసులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆత్మీయ సహకారము అందించినందుకు కాలనీవాసులందరికీ మా నూతన కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు

# మండల కేంద్రంలో 25 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

విగ్రహ ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సుంకి రెడ్డి ప్రకాష్ రెడ్డి

ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు వేసేందుకు భూమి పూజ



కుల్కచర్ల: మండలం 24 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో 25 అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులకు మండల కేంద్రము లో కోతుల గుట్ట పైన శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ప్రముఖ దాత సుంకిరెడ్డి ప్రకాష్ రెడ్డి నరసింహారెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ భారీ విగ్రహ నిర్మాణ బాధ్యతను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ కార్యంలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలకు ఎప్పుడు ముందుండాలని పేర్కొన్నారు ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్ బోల్సని భీమ్ రెడ్డి గ్రామ సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య బ్లాక్ 2 అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఇంద్రమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి అడ్వకేట్ బాల ముకుందం గారు డైరెక్టర్ తమ్మల రామచంద్రయ్య చెలిమిళ్ల ఆనందం మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ వార్డ్ మెంబెర్ రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ వినోద్ కుమార్ మలే కృష్ణయ్య గౌడ్ కంగారి ఆంజనేయులు చందు కృష్ణయ్య కొమ్ము శ్రీను జై వెంకటయ్య సంగప్ప వీరేశం అశోక్ గ్రామ పెద్దలు,భక్తులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ విగ్రహ నిర్మాణానికి సహకారం అందిస్తున్న దాత ప్రకాష్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# న్యూ బోయినపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కసరత్తు

పాఠశాలను పరిశీలించిన విద్యాశాఖ అధికారి.. ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవ



**బోయినపల్లి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చర్యలు తీసుకుంటున్నారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచన మేరకు విద్యాశాఖ అధికారి బోయినపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. పాఠశాల రెండో అంతస్తులో పది తరగతి గదులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వినియోగించి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఇటీవల ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారిని పాఠశాల పరిశీలనకు పంపించారని చెప్పారు. విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పించిన అనంతరం ప్రభుత్వం అనుమతి ఇస్తే న్యూ బోయినపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని జంపన ప్రతాప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షకీబ్, రమేష్, రాజు, ముకేశ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహిళా మృతి

మహిళ మృతితో ఆగ్రహించిన బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన



**బోయిన్ పల్లి, ఆగస్టు24 (ప్రజా జ్యోతి):** తుకారాం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటనపై ఉద్రిక్తత నెలకొంది. కడుపు నొప్పితో ఆస్పత్రిలో చేరిన మహిళకు కడుపులో సిస్ట్ ఉందని వైద్యులు గుర్తించినట్లు సమాచారం. అనంతరం శస్త్రచికిత్స చేస్తుండగా అధిక రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమించి మహిళ మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మహిళ మృతితో ఆగ్రహించిన బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి సంభవించిందని ఆరోపిస్తూ ఆస్పత్రి యాజమాన్యాన్ని నిలదీశారు. వైద్యులు అక్కడి నుంచి వెళ్లిపోయారని బంధువులు ఆరోపించారు. ఆగ్రహంతో కొందరు బంధువులు ఆస్పత్రిలో గొడవకు దిగి అద్దాలు ధ్వంసం చేసినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న తుకారాం గేట్ పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మహిళ మృతికి గల కారణాలు, వైద్యుల నిర్లక్ష్యం ఉందా లేదా అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. బంధువుల ఫిర్యాదు మేరకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్

30 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్





**రాజేంద్రనగర్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** పాలమాకుల గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల నుండి 30 లక్షల నిధులతో గ్రామంలో నేషనల్ హైవే నుండి హనుమాన్ దేవాలయం వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సోమవారం పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేసి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు త్రాగునీటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లను కూడా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నిధులు తీసుకువచ్చి అంచలంచలుగా అభివృద్ధి చేసి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ఎక్కడైనా పనులు మిగిలి ఉంటే తన దృష్టికి తీసుకువస్తే విడతల వారీగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పండరినాథ్, ఉపసర్పంచ్ గూడెపు కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సంస్కృతి ప్రపంచంలోనే గొప్పది: గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 24(ప్రజా జ్యోతి )** భారత సంస్కృతి ప్రపంచంలోని గొప్పది కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్దుం నగర్లో శ్రావణమాసంలో ఉత్తర భారత దేశ యూపీ ప్రజలు జరుపుకొను కావడి యాత్రలో కాంగ్రెస్ ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ శ్రావణమాసంలో ఉత్తర భారత దేశ ప్రజలు నిర్వహించే కావడి యాత్ర చాలా గొప్ప సంస్కృతి అని భారతదేశ విభిన్న సంస్కృతులు ప్రపంచంలోనే చాలా గొప్పవని అన్నారు ఈ ర్యాలీలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఉత్తర భారతదేశ సాంప్రదాయాలతో కావడి యాత్రను మహిళలు నిర్వహించారు

# సీఎం అల్పాహారం.. పిల్లలకు పౌష్టిక బలం

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ సమతా వెంకట్‌రెడ్డి

పిల్లలతో కలిసి టిఫిన్ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



**చేవెళ్ల, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఆమె.. పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. పిల్లలకు పౌష్టికాహారం అందితే ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టగలరని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక అల్పాహారం అందించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు అడ్డేక్కడ

చేవెళ్లలో నిబంధనలకు తూట్లు.. అధికారుల మౌనం
రెసిడెన్షియల్ అనుమతులు.. కమర్షియల్ నిర్మాణాలు
జీం2 పర్మిషన్.. జీం4 కట్టడం ఎలా సాధ్యం?
సెట్‌బ్యాక్ లేకున్నా సాగుతున్న నిర్మాణాలు
మున్సిపల్ యంత్రాంగం తీరుపై ప్రజల్లో అనుమానాలు




**చేవెళ్ల ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు ఒకలా తీసుకుని.. నిర్మాణాలు మరోలా చేపడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ అవసరాలకు భవనాలు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. భారీ నిర్మాణాలు బహిరంగంగానే సాగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

ఎంజి హోటల్ నిర్మాణం- నిబంధనలకు విరుద్ధం

చేవెళ్ల--షాబాద్ చౌరస్తా జాతీయ రహదారి పక్కన సుమారు 700 గజాల్లో 'ఎంజీ హోటల్' పేరుతో నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. పార్కింగ్, సెట్‌బ్యాక్, ఫైర్ సేఫ్టీ తదితర అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలుపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అధికార పార్టీ అండదండలతోనే ఈ నిర్మాణం కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

**జీం2 అనుమతి.. జీం4 నిర్మాణం?**

ఇంద్రారెడ్డి నగర్‌లో సుమారు 500 గజాల స్థలంలో జీం2కు అనుమతులు తీసుకుని అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కింది అంతస్తుల్లో షాపులు ఏర్పాటు చేసి కమర్షియల్ కార్యకలాపాలకు వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక ప్రజా ప్రతినిధి అండదండలతో యదేచగా నిర్మాణాలు పూర్తిచేసిన మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు అనుమతులకు, వాస్తవ నిర్మాణానికి మధ్య తేడా ఉంటే అధికారులు ఏం చర్యలు తీసుకున్నారన్నది ప్రశ్నగా మారింది.

**సెట్‌బ్యాక్ నిబంధనలు ఏమైనట్లు?**

మున్సిపాలిటీ పరిధిలో పలు నిర్మాణాల్లో సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణ అనుమతుల సమయంలో నిబంధనలపై దృష్టి పెట్టే అధికారులు.. క్షేత్రస్థాయిలో వాటి అమలును పర్యవేక్షిస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా!**

అనుమతులు తీసుకున్న విధానానికి భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణలు చేవెళ్లలో చర్చకు దారితీస్తున్నాయి. కొన్ని భవనాలు పూర్తయి వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నా అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో మున్సిపల్ పర్యవేక్షణ వ్యవస్థపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**చిన్నవారికి నిబంధనలు.. పెద్దవారికి మినహాయింపులా?**

చిన్న నిర్మాణాల్లో నిబంధనల ఉల్లంఘనలపై నోటీసులు, చర్యలు ఉంటే.. భారీ నిర్మాణాల విషయంలో అదే స్థాయిలో స్పందన ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందిస్తారా?**

అనుమతులు పొందిన భవనాలు, వాస్తవంగా నిర్మించిన భవనాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మించినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దొంగలు దర్జాగా 'దావత్'

ఇంట్లో ఎవరూ లేనిది చూసి చోరీకి స్కెచ్
మాంసం తిని, మద్యం తాగి నిదానంగా దోపిడీ
రూ. 2 లక్షల నగదు, విలువైన వస్తువుల అపహరణ
షాద్‌నగర్ సీఎస్కే విల్లాస్‌లో వింత ఘటన




**రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి )** తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేతివాటం ప్రదర్శించే దొంగలు.. ఈసారి ఏకంగా దర్జా ప్రదర్శించారు. చోరీకి వెళ్లిన ఇంట్లో ఏమాత్రం భయం లేకుండా విందు చేసుకున్నారు. ఇంట్లో ఉన్న మాంసాన్ని ఆరగిస్తూ.. అక్కడే ఉన్న ఖరీదైన విదేశీ మద్యాన్ని సేవిస్తూ ఎంజాయ్ చేశారు. ఆ తర్వాత తీరిగ్గా లక్ష రూపాయల నగదు, విలువైన వస్తువులు మూటగట్టుకుని ఉడాయించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ వింత చోరీ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే..

**కుమార్తె ఇంటికి వెళ్లగా..**

స్థానిక సీఎస్కే విల్లాస్‌లో నివాసం ఉంటున్న నక్కల యశోద రెండు రోజుల క్రితం మహబూబ్‌నగర్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లారు. ఆమె ఇంట్లో లేని విషయాన్ని పసిగట్టిన ముగ్గురు దుండగులు అర్ధరాత్రి వేళ గడ్డపారతో ఇంటి గ్రిల్స్‌ను తొలగించి లోపలికి చొరబడ్డారు.

**ఎలక్ట్రానిక్ వస్తువులు వదిలేసి..**

ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువా, లాకర్లు పగులగొట్టి రూ. 1 లక్ష నగదు, ఓ ఖరీదైన ఐఫోన్, చేతి గడియారం, బ్రాండెడ్ టీషర్టులను ఊడ్చేశారు. అలాగే ఇంట్లో ఉన్న విదేశీ మద్యం బాటిళ్లను సైతం తమవెంట తీసుకెళ్లారు. అయితే, అక్కడే ఉన్న ల్యాప్‌టాప్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను మాత్రం ఏమాత్రం ముట్టుకోకపోవడం గమనార్హం.

**విస్మయం గొలిపిన దొంగల తీరు**

చోరీ జరిగిన తీరు పోలీసులను, బాధితులను విస్మయానికి గురిచేసింది. దొంగలు ఇంట్లోనే ఉండి మాంసం తిని, మద్యం సేవించిన ఆనవాళ్లు ఘటనా స్థలంలో స్పష్టంగా కనిపించాయి. గంటల తరబడి అక్కడే గడిపి, దర్జాగా విందు ఆరగించిన తర్వాతే పక్కాగా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

**సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గాలింపు**

చోరీపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ముగ్గురు వ్యక్తులు ఈ ఘటనలో పాలుపంచుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వారు ఏ మార్గంలో వచ్చారు? ఎంతసేపు ఉన్నారు? అనే కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన సొత్తు విలువ సుమారు రూ. 2 లక్షల వరకు ఉంటుందని అంచనా. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న స్థానికులు, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని కోరుతున్నారు.

# మండల స్థాయి ప్రజావాణికి ఐదు దరఖాస్తులు
## రెవెన్యూ భూముల సమస్యలపై వచ్చిన దరఖాస్తులు




**మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఐదు దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులన్నీ రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలపై వచ్చినవిగా అధికారులు తెలిపారు.ప్రజల నుంచి స్వీకరించిన ఐదు దరఖాస్తులను పరిష్కరించేందుకు తహసీల్దార్‌కు అందజేసినట్లు శేషగిరి శర్మ, ఎంపీడీవో ఒ నోడల్ అధికారి తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే దరఖాస్తుల పరిష్కార వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.మండల స్థాయి అధికారులు హాజరుప్రజావాణి కార్యక్రమంలో పి. శ్రీనివాస్ తహసీల్దార్, శ్రీజ రెడ్డి మున్సిపల్ కమిషనర్, ఎం. రమేష్ ఎంపీఓ, రుశేంద్రమణి అగ్రికల్చర్ ఆఫీసర్, స్వప్న వెటర్నరీ అధికారి, ధర్మానాయక్ ఎంఈఓ, డాక్టర్ మోహిద్ మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ సూపర్‌వైజర్లు సావిత్రి, సాయిరాములు, తరుణ్ కుమార్, ఎస్కే వసీం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ వార్డెన్లు, సైదయ్య సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్, నాగులు హౌసింగ్ ఏఈ, మణిదీప్, సుస్మిత ఏఈలు ఆర్‌డబ్ల్యూఎస్, ప్రభాకర్ ఏఈ ఇరిగేషన్, అమర్ సింగ్ ఏఈ ఎలక్ట్రిసిటీ, నాగరాజు బీట్ ఆఫీసర్, నిజాముద్దీన్ ఏపీఎం తదితర మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు

# సైబర్ వలలో చిక్కొద్దు.. డ్రగ్స్‌తో చెడిపోవద్దు

చేవెళ్ల సీఐ నరేందర్‌రెడ్డి
చైతన్య డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు పోలీసుల అవగాహన



**చేవెళ్ల, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని చైతన్య డిగ్రీ కాలేజీలో విద్యార్థులు, సిబ్బందికి సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై చేవెళ్ల పోలీసులు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ కె. నరేందర్‌రెడ్డి, ఎస్ఐ సి. కోటేశ్వర్‌రావు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు. గుర్తు తెలియని లింకులు, అనుమానాస్పద సందేశాలకు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 నుంచి 180 మంది విద్యార్థులు, సిబ్బంది హాజరై చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన ప్రతిఒక్కరూ చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి

ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
శంషాబాద్ ఎంపిడిఓ మున్నీ

**రాజేంద్రనగర్, ఆగష్టు 24 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన ప్రతిఒక్కరూ చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని శంషాబాద్ ఎంపిడిఓ మున్నీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నుంచి కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.
ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన వారు చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చేయూత పింఛన్ పథకానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు వారి గ్రామపంచాయతీ కార్యదర్శికైనా,లేదా మండల కార్యాలయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మనపురం గోల్డ్ ఫైనాన్స్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ప్రారంభం

ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,ఆగస్టు24,ప్రజాజ్యోతి:** డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మనపురం గోల్డ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నమ్మకమైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన గోల్డ్ లోన్ బ్రాంచ్ ద్వారా స్థానిక ప్రజలకు సులభతరమైన, వేగవంతమైన ఆర్థిక సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయశీ అన్నారు.కమలా నగర్‌లోని కాప్రా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఈ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు సంస్థ ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

ఎంపీ ఈటల రాజేందర్ కు సమస్యను వివరించిన బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్



**ఉప్పల్,ఆగస్ట్24,ప్రజాజ్యోతి:** జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు గత కొంతకాలంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యం లో విద్యార్థుల సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి,వారికి మద్దతుగా నిలవాలని కోరారు.విద్యార్థుల విజ్ఞప్తిపై ఎంపీ ఈటలరాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం వారికి అండగా ఉంటామని వారి న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థులను వెంట తీసుకెళ్లి, వారి సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన రామంత పూర్ బీజేపీ సీనియర్ నాయకులు గడ్డం సాయి కిరణ్ అలాగే పలువురు పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జిల్లా పరిషత్ ఫిజికల్ డైరెక్టర్ జి పద్మావతి పదవి విరమణ,

ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు24(ప్రజాజ్యోతి)** ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్ గా సేవలందించిన జి.పద్మావతి పదవీ విరమణ సందర్భంగా సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జి. పద్మావతి ని ఘనంగా సన్మానించి, ఆమె అందించిన సేవలను అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో పాఠశాల అభివృద్ధిలో ఆమె చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. జెడ్పీహెచ్ఎస్ ఉప్పల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా, ఉప్పల్ జోనల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పద్మావతి విద్యా రంగానికి విశేష సేవలందించారని తెలిపారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆమె సేవలకు గుర్తింపుగా నిలిచిందన్నారు. పదవీ విరమణ అనంతరం ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యుల తో గడపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు హాజరై పద్మావతి కి పదవి విరమణ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణికి 12 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో రాధారాణి
అధికారులు సమస్యల్ని పరిశీలించి పరిష్కరించాలి
ప్రజల నుంచి క్రమంగా పెరుగుతున్న ఫిర్యాదుల సంఖ్య





**యాచారం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** మండల స్థాయి ప్రజావాణికి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయని ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో రాధారాణి చెప్పారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయా శాఖలకు చెందిన 15 మంది అధికారులు ప్రజల నుంచి ప్రజా సమస్యలపై 12 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎంపీడీవో చెప్పారు. కాగా తాగు నీరు, విద్యుత్ ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందాయని చెప్పారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గత సోమవారం భూ సమస్యలపై 3 ఫిర్యాదులు రాగా సోమవారం ప్రజావాణిలో 12 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదుల సంఖ్య గత వారం కన్నా ఈ వారం పెరిగిందని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాచారం డివిజన్‌లో రూ.46 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం



ఉప్పల్,ఆగస్టు24,ప్రజాజ్యోతి: నాచారం డివిజన్‌లో మొత్తం రూ.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు.నాచారం డివిజన్ రామ్‌రెడ్డి నగర్‌లో గోల్డ్‌మ్యాన్ భద్రయ్య వీధితో పాటు ఇతర వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనుల ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్‌లతో కలిసిప్రారంభించారు.అదేవిధంగా నాచారంలోని ఎంతో పురాతనమైన చిన్న స్కూల్ భవనం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరడంతో, అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చొరవతో ఆ భవనాన్ని కూల్చివేయడం జరిగింది. అప్పటి నుంచి ఖాళీ గా ఉన్న ఈ స్థలంలో నూతన భవనం నిర్మించాలని పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులను కోరడం జరిగింది.ఎట్టకేలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.16 లక్షలు మంజూరయ్యాయి.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్, రామారావు, నాచారం,హెచ్ఎంటీ నగర్ డివిజన్‌ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రామ్‌రెడ్డి నగర్ కాలనీవాసులు, నాచారం గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఈనెల 27న ఉద్యోగుల మహా ధర్నా!

ఉద్యోగుల మహాధర్నాకు అనుమతి ఇవ్వండి..
టీజీజేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్
జిల్లా అదనపు కలెక్టర్, జెయింట్ సీపీకి వినతి పత్రం సమర్పణ



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 24 ప్రజాజ్యోతి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 27న తలపెట్టనున్న మహా ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలంటూ, రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్మయి, ఫ్యూచర్ సిటీ జెయింట్ కమిషనర్ హరిచందనదీప్తిలను కలసిన, టీజీజేఏసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఊటు యశ్వంత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఊటు యశ్వంత్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలను జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. టీజీజేఏసీ రాష్ట్ర చైర్మన్ శ్రీమారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు రంగారెడ్డి జిల్లాలో అన్ని వర్గాల ఉద్యోగుల అభీష్టం మేరకు ఈనెల 27న మహా ధర్నా కార్యక్రమం శాంతియుతంగా అన్ని భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఉద్యోగులు పెద్దఎత్తున సమస్యల పరిష్కారం కొరకు కొంగరకాలన్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు శ్రీనివాసరావు, రంగయ్య, ఆనంద్ సింగ్, గోపాల్ నాయక్, వాణి శ్రీదేవి, అన్నపూర్ణ, తేజ, గౌస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పనితీరును అందించేలా రూపొందించిన పోకో ఎం8ఎక్స్ 5జీ




**హైదరాబాద్:** షియోమి ఇండియా ఈరోజు భారతదేశంలో కొత్త క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 మొబైల్ ప్లాట్‌ఫారమ్‌తో పనిచేసే తొలి స్మార్ట్‌ఫోన్ అయిన పోకో ఎం8ఎక్స్ 5జీని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. భారీ 7900ఎమ్ఏహెచ్ బ్యాటరీ, రోజువారీ వినియోగానికి అనువైన మన్నిక, పెద్ద 6.9-అంగుళాల 120హెర్ట్జ్ అడాప్టివ్ డిస్‌ప్లే, ప్రత్యేకమైన డిజైన్‌ను సమ్మిళితం చేసిన పోకో ఎం8ఎక్స్ 5జీ, నేటి కష్టమర్ల జీవనశైలి, పని, వినోద అవసరాలకు అనుగుణంగా ఒక విశ్వసనీయమైన స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. పోకో ఎం8ఎక్స్ 5జీ ప్రధానంగా వినియోగదారులకు ఛార్జర్‌పై ఆధారపడకుండా మరింత స్వేచ్ఛను అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. కొత్త నగరాన్ని అన్వేషించడం, సుదీర్ఘమైన పనిదినాన్ని పూర్తి చేయడం, ప్రయాణంలో కంటెంట్‌ను స్ట్రీమ్ చేయడం, ఆన్‌లైన్ తరగతులకు హాజరవడం లేదా రాత్రి పొద్దుపోయే వరకు కనెక్ట్ అయి ఉండటం వంటి సందర్భాల్లో, బిజీగా ఉండే రోజుల్లోనూ వినియోగదారులకు తోడుగా ఉండేలా ఈ స్మార్ట్‌ఫోన్ రూపొందించబడింది. డెస్క్‌కు మాత్రమే పరిమితం కాని జీవితం కోసం రూపొందించబడింది.

# యువతే దేశ భవిష్యత్తు

విద్య, వైద్యానికి 40% బడ్జెట్ కేటాయించాలి





**ఉప్పల్,ఆగస్టు24,ప్రజాజ్యోతి:** ఈసీఐఎల్ మైదానం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బందారపు నర్సయ్య గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన "జెన్ జెడ్ అడ్డ విత్ మల్లన్న" కార్యక్రమంలో పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాది మంది విద్యార్థులు హాజరై విద్య,ఉపాధి,రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు,రాజకీయాలపై చిట్ చాట్ లోప్రశ్నలుఅడిగారు ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ,యువత ప్రశ్నించే ధైర్యం పెంచుకోవాలని అన్యాయాలపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో కనీసం 40 శాతం నిధులు కేటాయించాలని,మొదటి తరగతి నుంచి ఉన్నత విద్య వరకు అందరికీ ఉచిత విద్య అందించడమే తమ పాలసీ అని తెలిపారు.ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీపై పోరాటం కొనసాగిస్తామని, ఆర్ టి ఈ -2009 ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు.కుల వివక్ష కొనసాగుతున్నంత కాలం రిజర్వేషన్లు అవసరమేనని, రిజర్వేషన్లు తొలగించాలంటే ముందుగా కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని అన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని హామీ ఇచ్చారు.అలాగే 2028లో ఆలేరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, ఉప్పల్ నుంచి టీఆర్పీ తరపున చక్రపాణి గౌడ్ పోటీ చేస్తారని ప్రకటించారు.

సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి రాజ్యాధికారం సాధిస్తామని మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. టీఆర్పీ ఎన్నికల గుర్తు"కత్తెర"అని, అవినీతి శక్తుల తోకలు కత్తిరించడానికే ఆ గుర్తును ఎంచుకున్నామని తెలిపారు.

కార్యక్రమం అనంతరం వివిధ కళాశాలల విద్యార్థులకు తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా మెరిట్ అవార్డులు అందజేశారు.కార్యక్రమం లో టీఆర్పీ నాయకులు, యువజన ప్రతినిధులు, విద్యార్థి నాయకులు,పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే కెరీర్‌లో రాణింపు

ఉద్యోగ ఇంటర్వ్యూలకు ఆత్మవిశ్వాసమే కీలకం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కాంచన లత
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ వర్క్‌షాప్



**చేవెళ్ల, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే కమ్యూనికేషన్ నైపుణ్యాలతో పాటు ఆత్మవిశ్వాసం అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అన్నారు. చేవెళ్ల జీడీసీలో కెరీర్ డెవలప్‌మెంట్ సెల్, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సోమవారం కమ్యూనికేషన్ స్కిల్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థ, చేవెళ్ల మండలం స్పాన్సర్‌గా వ్యవహరించింది. సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్హతలతో పాటు క్రమశిక్షణ, సానుకూల దృక్పథం, స్పష్టమైన సంభాషణ, నిరంతర అభ్యాసం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ.. ఇంటర్వ్యూలు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో సమర్థవంతమైన కమ్యూనికేషన్ ఎంతో అవసరమన్నారు. వర్క్‌షాప్‌లో బాడీ లాంగ్వేజ్, యాక్టివ్ లిజనింగ్, ఇంటర్వ్యూ టెక్నిక్స్, హెచ్ఆర్ రౌండ్లు, కెరీర్ ప్లానింగ్, ప్రొఫెషనల్ ఎటికెట్, నాయకత్వ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షకులు ఆర్. గౌరీ నందన, కె. శ్రీనిజ ప్రాక్టికల్ ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేషనల్ యూత్ లీడర్‌షిప్ కన్వీనర్ శ్రీ శ్రవణ్ యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించుకోవాలని సూచించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు మానవీయ విలువలు, క్రమశిక్షణ, సేవాభావం, బాధ్యతాయుత పౌరసత్వంపై సందేశం ఇచ్చారు. కార్యక్రమాన్ని కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎ. కవిత, ఆంగ్ల విభాగం లెక్చరర్ డా. షాజహాన్ సిద్ధిఖీ సమన్వయంతో నిర్వహించారు. గోపాల చారి కార్యక్రమ నిర్వహణకు అందించిన సహకారం ప్రోత్సాహాన్ని నిర్వాహకులు ప్రత్యేక అభినందించారు.

# కొత్తూరులో వైభవంగా మార్వాడీల కావడి యాత్ర

కావడీలోని నీళ్లతో శివయ్యకు అభిషేకాలు ప్రత్యేక పూజలు
హాజరైన సీఐ నాగార్జున రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్
పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ నరసింహ గౌడ్



**కొత్తూరు ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో మార్వాడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కావడి యాత్ర వైభవంగా జరిగింది.కొత్తూరు హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన కావడియాత్రలో సుమారు 1000 మందికి పైగా మార్వాడీలు పాల్గొని కావడీలను మోసుకుంటూ పాదయాత్రగా శివాలయం వద్దకు చేరుకొని శివలింగానికి కావడిలోని నీళ్లతో అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాహిత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ నరసింహ గౌడ్,ఎర్రవెల్లి నాగరాజు చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కావడి నీళ్లతో అభిషేకాలు చేశారు.అనంతరం కొత్తూరు మున్సిపాలిటీలోని ప్రధాన విధులలో కావడి యాత్రలో పిల్లలు,పెద్దలు,మహిళలు అంతా కాషాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు.ప్రకృతి పట్ల మనకున్న నమ్మకాన్ని చూపించడం,కృతజ్ఞత తెలుపడమే ఈ యాత్ర లక్ష్యమని మార్వాడీలు పేర్కొన్నారు.ఏటా శ్రావణమాసంలో మార్వాడీలు కుటుంబబంధాలు బాగుండాలని,పంటలు పండాలని,వర్షాలు కురవాలని కోరుకుంటూ కావడి యాత్రను చేపడతారు.ఈ కార్యక్రమంలో నాయకులు కర్రోళ్ల సురేందర్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్,రవి నాయక్,చింత సాయి తేజశ్వర్,చిల్కామారి నరసింహ,బబ్లు గౌడ్,బండి శ్రావణ్, నరసింహ గౌడ్,మార్వాడి సంఘం నాయకులు అరవింద్ మిర్జా,శర్వణ్ శర్మ,సునీల్ గహ్లోత్,మనోజ్,వైష్ణవ్,జగదీష్ చౌదరి,నేమిచంద్ కచ్చువా,ఓం ప్రకాశ్,భీమ్ కుమార్,ములారం గోదారా,భవానీ శంకర్,లక్ష్మీకాంత్,దుర్గా పండిట్,నరేంద్ర శర్మ,ఉపేంద్ర సింగ్,టుంటున్ రాయ్, జీ.గుడ్డు మిశ్రా,రాజు సింగ్,దినేష్ శర్మ,రింకు సింగ్, లక్ష్మీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ కంటోన్మెంట్ మిషన్‌కు శ్రీకారం

**నవ కంటోన్మెంట్ నిర్మాణంలో భాగంగా పారిశుధ్యానికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, ఆగస్టు 24.(ప్రజా జ్యోతి):** నవ కంటోన్మెంట్ నిర్మాణంలో భాగంగా 'క్లీన్ కంటోన్మెంట్ మిషన్' చేపట్టాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని పలు అభివృద్ధి అంశాలపై సూచనలు చేశారు.నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో పలు సమస్యలను గుర్తించానని, ముఖ్యంగా బోర్డు పరిధిలోని అన్ని వార్డుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని శ్రీగణేష్ తెలిపారు.పారిశుధ్య లోపాలతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని, వెంటనే ప్రత్యేక కార్యాచరణతో 'క్లీన్ కంటోన్మెంట్ మిషన్' ప్రారంభించాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రతిపాదనకు బ్రిగేడియర్, సీఈఓ, నామినేటెడ్ సభ్యులు అంగీకరించి త్వరలోనే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యూపీహెచ్‌సీ) నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. రెండు ప్రాంతాల్లో ఎన్‌ఓసీలు మంజూరయ్యాయని, మిగిలిన ప్రాంతాలకు కూడా త్వరగా ఎన్‌ఓసీలు ఇస్తే నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా సమకూరిన రూ.303 కోట్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములకు మరో రూ.35 కోట్లు అందించనుందని తెలిపారు. ఈ నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని నాలాలు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి మౌలిక వసతులను మెరుగుపరచాలని బోర్డును కోరారు.

# పాలిటెక్నిక్ కళాశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తూ నేడు కళాశాల బంద్

**జీఓ నంబర్ 97ను వెంటనే సమీక్షించాలి**
**ఏబీవీపీ టెక్నికల్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ హర్షిత్**

**మేడ్చల్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన శక్తి పథకం కింద ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలలను ఏకీకృతం చేసే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏబీవీపీ టెక్నికల్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడికాల హర్షిత్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర భాగస్వామ్య వర్గాలతో తగిన సంప్రదింపులు జరపకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను ప్రభావితం చేసే జీఓ నంబర్ 97ను వెంటనే సమీక్షించాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 97 ద్వారా కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీ శాఖ పేరును డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్‌గా మార్చడంతో పాటు, ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. అదే విధంగా పాలిటెక్నిక్ కళాశాలలను కూడా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఐటీఐలు, ఏటీసీలు కార్మికశాఖ పరిధిలో, పాలిటెక్నిక్ కళాశాలలు ఏఐసీటీఈ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతున్నాయని, భిన్నమైన విద్యా వ్యవస్థలను ఏ ప్రాతిపదికన ఒకే పరిధిలోకి తీసుకొస్తారని హర్షిత్ ప్రశ్నించారు. దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను ప్రైవేట్, ప్రభుత్వ అనుబంధంతో నడుస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పునర్వ్యవస్థీకరణ వల్ల విద్యార్థుల విద్యా గుర్తింపు, సంస్థాగత స్వయం ప్రతిపత్తి, మౌలిక వసతులు, పాఠ్య ప్రణాళిక, ప్రవేశాల విధానం, పరీక్షల నిర్వహణ, ఉన్నత విద్య, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై అనేక సందేహాలు నెలకొన్నాయని తెలిపారు. ఈసెట్, లేటరల్ ఎంట్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై విద్యార్థుల్లో ఆందోళన ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులను ఇంజనీరింగ్ ఉన్నత విద్యకు దూరం చేసి, కేవలం కార్మిక శక్తిగా మార్చే ప్రయత్నం జరుగుతోందనే అనుమానాలు విద్యార్థుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. సర్టిఫికెట్ కోర్సులు అందించే వ్యవస్థతో విజయవంతంగా కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను అనుసంధానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయమే అయితే వారు ఆందోళనలకు ఎందుకు దిగుతున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని హర్షిత్ అన్నారు. తెలంగాణ విద్యాశాఖ



మంత్రి వెంటనే ఈ అంశంపై స్పందించి జీఓ నంబర్ 97పై సమీక్ష నిర్వహించాలని, విద్యార్థులు, అధ్యాపకుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి వారి భవిష్యత్తుపై భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని హర్షిత్ తెలిపారు.

# తలకొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనం

- తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే
- కాంగ్రెస్ లో సీనియర్,జూనియర్ తేడా లేదు అందరూ సమానమే
- కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు..
- రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కల్వకుర్తిని అభివృద్ధి చేసుకుందాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి







**తలకొండపల్లి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** దేశం కోసం నిర్మించబడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేశారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శతాబ్ది సిల్వర్ స్ప్రింగ్స్ గ్రాండ్ లో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు.అనంతరం కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ అని,ఇది పేదల పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తల కష్టం వల్లనే తలకొండపల్లిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని,మీ కష్టాన్ని వృధా కానివ్వనని అన్నారు.గత పదేళ్లుగా నియోజకవర్గంలో జరగని అభివృద్ధిని తమ హయాంలో చేసి చూపిస్తామని,ప్రతి గ్రామానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని,మీ వెంట నేనున్నా,మీ సమస్య ఏదైనా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని,మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.పార్టీలో పనిచేసే కార్యకర్తలందరూ ఏకతాటిపై ఉండాలని,పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గౌరవం,నామినేటెడ్ పదవులు దక్కుతాయని తెలిపారు.బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను పటిష్టం చేయాలని నూతన అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీలు నిర్మాణం చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీలో గిల్లికజ్జాలు వద్దని,సీనియర్,జూనియర్ కాంగ్రెస్ అనే తేడా తారతమ్యం లేకుండా అందరూ సమానమేనని,ఇది ఎవరి సొంత పార్టీ కాదని అన్నారు.కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని,కార్యకర్తలందరూ గ్రామీణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోపిడీ చేసి అప్పుల కుప్పగా తయారు చేసిందన్నారు.అలాంటి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.కార్యకర్తల మధ్య చిన్నచిన్న మనస్పర్థలకు తావివ్వకుండా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఒకసారి ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా ఆ ఓటమిని గుణపాఠంగా తీసుకుని మరింత పట్టుదలతో పనిచేస్తే తిరిగి విజయం సాధించవచ్చని పేర్కొన్నారు.రాజకీయాల్లో డబ్బు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ డబ్బులతో అన్నింటినీ కొనలేమని, సంస్కారం,మంచితనం కూడా ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో అనేక మందిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని,తనపై కూడా నిర్దాక్షిణ్యంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు.ప్రతిపక్షానికి చెందిన వారినైనా,పాలకపక్షానికి చెందిన వారినైనా వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేసే రాజకీయాలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు గట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,గుజ్జుల మహేష్,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి రెడ్డి,సర్పంచులు కడారి రామకృష్ణ యాదవ్,అవురుచింతల రమేష్,రాజు నాయక్,శ్రీనివాస్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్లు అంజయ్య గుప్త,ఎం.డి అజిమ్,చెర్ల వెంకట్ రెడ్డి,బ్లాక్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మైనార్టీ అధ్యక్షులు ఆరీఫ్,డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్,కిసాన్ సెల్ అధ్యక్షులు విష్ణ గౌడ్,ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు శివకుమార్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి,సీనియర్ నాయకులు డేవిడ్, పయ్యావుల రమేష్ యాదవ్, జోగు రమేష్, గణేష్ గుప్తా, శ్యాంసుందర్ రెడ్డి, కాకి కృష్ణ, అవంచ నర్సింహారెడ్డి, పబ్బతి వెంకటయ్య, పెరుమల్ల జంగయ్య, రాములు, జుట్టు తిరుపతి ముదిరాజ్, హరి మోహన్ రెడ్డి, దశరథం, శ్రీశైలం, రమేష్, భక్కి కుమార్,యాదయ్య,పవన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు బిఎల్ఎలు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**మయోరా ఇండియా కార్మికుల సమ్మెకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మద్దతు**



**మేడ్చల్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లిలోని మయోరా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల సమ్మెకు మాజీ మంత్రి, మయోరా కంపెనీ బీఆర్‌టీయూ అధ్యక్షుడు వి. శ్రీనివాస్ గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్మికులను తొలగించడం సరికాదని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు వేతన ఒప్పందాన్ని అమలు చేసి వేతనాలు పెంచడంతో పాటు బోనస్‌లు అందించాలని కోరారు. కంపెనీలో కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడే విధంగా కార్మిక చట్టాలు ఉండాలి తప్ప, వారిని ఇబ్బందులకు గురిచేసేలా ఉండకూడదని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని వి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయోరా కంపెనీ బీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి జె. సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కే. బాల మల్లేష్, కే. నరసింహ, జాయింట్ సెక్రెటరీ కే. మధుసూదన్ రెడ్డి, మహేష్, ఆర్గనైజర్ సెక్రెటరీ బి. శ్రీను, ట్రెజరర్ సిహెచ్. ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి..

**ఏ ఎస్ ఐ లు కాటంరాజు, చంద్రకళ..**



**శంకర్ పల్లి: ఆగస్టు( ప్రజా జ్యోతి)** వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ లు కాటమరాజు, చంద్రకళ తెలిపారు. సోమవారం శంకర్ పల్లి పట్టణ పరిధిలోని మీడియా చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపకూడదని, అలాగే రాంగ్ రూట్లో వెళ్లకూడదని తెలిపారు. మొబైల్ మాట్లాడుతూ బైకులు, వాహనాలు నడపకూడదని చెప్పారు. ప్రమాదాలు జరిగేలా వాహనాలు వేగంగా నడపకూడదు అన్నారు.

# ఫీజుల బకాయి వెంటనే చెల్లించాలి: కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రాంచందర్రావు దీక్ష**






**శేర్లింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** ఫీజుల బకాయి బిజెపి లడాయి - నినాదంతో రెండు రోజుల నిరాహార దీక్ష చేస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు కి రాష్ట్ర కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి... ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు చెల్లించాల్సిన 15 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల కోసం చెల్లించే ఈ డబ్బులను ఖర్చుగా కాకుండా భవిష్యత్తులో రాష్ట్రానికి వచ్చే ఆదాయంగా, పెట్టుబడిగా భావించాలని ఆయన అన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు ఫీజులు చెల్లించని కారణంగా సర్టిఫికెట్లు కళాశాలలు ఇవ్వకపోవడం నష్టం చేస్తుందని ఈ పాపం గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం క్షమించరాని తప్పిదమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా వైఫల్యం చెందారని పేర్కొంటూ... వెంటనే విద్యాశాఖను సమర్థుడైన వ్యక్తికి అప్పగించాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి భాస్కరరెడ్డితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం. రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, సురభి రవీందర్ రావు, బాల్ద అశోక్, నరేందర్ రెడ్డి, కుమార్ యాదవ్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద ఆగస్టు 27న జరిగే మహాధర్నా ను విజయవంతం చేయాలి:

టీజేఎస్సీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ ఎస్ విక్రమ్ కుమార్ కన్వీనర్ ఎం బి కృష్ణ యాదవ్

టీజేఎస్సీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ ఎస్ విక్రమ్ కుమార్, ఎం బి కృష్ణ యాదవ్ నేతృత్వం లో కార్యవర్గ సమావేశం హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ లో పలు కీలక అంశాలను చర్చించి, క్రింది కార్యక్రమాలు ఏకగ్రీవంగా నిర్ణయించింది. టీజేఎస్సీ తీసుకున్న నిర్ణయాలు, పిఆర్ సి ని వెంటనే ప్రకటించాలి,డిఎ లను వెంటనే ప్రకటించి పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలి, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి, ఈ హెచ్ ఎస్ ను సమర్థవంతం గా అమలు చేయాలని కోరుతూ తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటించి ఈ క్రింది కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ కోరారు. 27 ఆగస్టు 2026 ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా/ప్రదర్శన. 10 సెప్టెంబర్ 2026: చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు హైదరాబాద్ జిల్లా నుండి ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందిస్తూ,అధిక సంఖ్యలో పాల్గొనాలని సభ్యులను కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ విభాగం) కదరావన్ పలని ఐఏఎస్.కలిసి, హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ఈనెల 27వ తారీకున మహా ధర్నా



కార్యక్రమానికి సంబంధించి సమాచార పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న.ఎన్జీవో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి క్షట. శ్రీనివాస్. నాలుగో తరగతి అధ్యక్షుడు సత్యనారాయణ.మంజుల రెడ్డి. కో కన్వీనర్ నర్సింగ్ రావు.జాకబ్.డాక్టర్ సురేందర్. బాలాజీ.రాజ్ కుమార్.వెంకటేష్. తదితరులు పాల్గొని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం,వారి న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం మనమందరం ఐక్యంగా,సమష్టిగా పనిచేద్దాం అని పేర్కొన్నారు.

# గచ్చిబౌలి రైదుర్గంలో ట్రాఫిక్ నిర్వహణ చర్యలను సీనియర్ అధికారులు తనిఖీ

జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ సున్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, సున్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్, ఏడీసీపీ శ్రీ టి. హన్మంత్ రావుతో కలిసి గచ్చిబౌలి ఒ రైదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కీలక ట్రాఫిక్ కూడళ్లు మరియు మార్గాలను తనిఖీ చేసి, ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికి రద్దీని తగ్గించడానికి తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈ తనిఖీ సందర్భంగా, జర్నలిస్ట్ కాలనీ కమాన్ వద్ద యూ–టర్న్ తెరవడం, అపర్ణా షాంగ్రి–లా––గౌలిదొడ్డి వద్ద రోడ్డు విస్తరణ మరియు మరమ్మతులు, విప్రో జంక్షన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ ఏర్పాటు, వృక్షసంపదను తొలగించడం,ఫ్రీ లెఫ్ట్‌లను విస్తరించడం, అలాగే గౌలిదొడ్డి––నానక్‌రామ్‌గూడ––ఐఐఐటి––ఐసిఐసిఐ కారిడార్‌లో ట్రాఫిక్ రాకపోకలను మెరుగుపరచడంపై ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్‌ను విభజించడం, అనవసరమైన యూ–టర్న్‌లను తగ్గించడం,



నిరంతరాయ ట్రాఫిక్ రాకపోకలను నిర్ధారించడం, మరియు వంశీ రామ్ బీఎస్ఆర్ టవర్స్ నుండి మేడికుంట అంచు మీదుగా మంత్రి కన్స్ట్రక్షన్స్ రోడ్ వరకు ప్రత్యామ్నాయ రహదారిని అభివృద్ధి చేయడం వంటి చర్యలను కూడా అధికారులు సమీక్షించారు. ఐటీసీ కోహినూరులో జరుగుతున్న పనులను అధికారులు తనిఖీ చేసి, సులభమైన ట్రాఫిక్ రాకపోకలకు వీలుగా పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాదచారుల క్రాసింగ్‌ల కోసం సరైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, మరియు సురక్షితంగా దాటడానికి పాదచారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ ను ఉపయోగించేలా మార్గనిర్దేశం చేయాలని టీజీఐఐసీ అధికారులకు సూచించారు. గచ్చిబౌలి––ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్––నానక్‌రామ్‌గూడ కారిడార్ పొడవునా శాస్త్రీయ ట్రాఫిక్ నిర్వహణ, ఫ్రీ లెఫ్ట్‌లను సమర్థవంతంగా ఉపయోగించడం, మెరుగైన రహదారి మౌలిక సదుపాయాలు, పాదచారుల భద్రత మరియు సులభమైన ట్రాఫిక్ రాకపోకలపై అధికారులు ఉద్ఘాటించారు.

# మొయినాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 500 గొడుగుల పంపిణీ

తెలంగాణ రక్షణ సేన పార్టీ అందరికీ రక్షణగా ఉంటుంది

టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు

**మొయినాబాద్ : ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి)** టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం నాడు తోల్కట్ట,ఎత్ బార్ పల్లి, నక్కలపల్లి, గ్రామాలలో 500 గొడుగుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజవర్గం ఇన్చార్జి బేగరి రాజు, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి అన్వార్ ఖాన్,టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేన ఉండబోతుందని అన్నారు పార్టీ పుట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి



ఆదరణ లభిస్తుందన్నారు వర్షాకాలం లో పేద ప్రజలు జీవన ఉపాధి రీత్యా బయటికి వెళ్లినప్పుడు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ తెలంగాణ రక్షణ సేన గొడుగు తోడు ఉంటుందన్నారు పార్టీ మీద అభిమానంతో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి సొంత డబ్బులతో 500 గొడుగులను ప్రింట్ చేయించినందుకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు ఇలాంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని టిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, చాకలి విక్రమ్,బొక్క సురేందర్ రెడ్డి,యండి యూనిస్, బొక్క రవీందర్ రెడ్డి,బొడ్డ భాస్కర్, రాపిక్, పాల్గొన్నారు

# విద్యుత్ నీటి సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

లో వోల్టేజీతో సక్రమంగా లేని విద్యుత్ సరఫరా

ప్రజల ప్రధాన ప్రాథమిక అవసరం తాగునీరే

రెండు నెలలుగా అరకొర మిషన్ భగీరథ నీటి సరఫరా

దూర ప్రాంతాల్లోని నీటి వనరుల్ని ఆశ్రయిస్తున్న ప్రజలు

అవసరాల దృష్ట్యా సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి

**యాచారం, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** నందివనపర్తిలోని ఎనిమిదవ వార్డులో నెలకొన్న విద్యుత్, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎనిమిదవ వార్డు సభ్యురాలు కొండాపురం సుష్మ శ్రీశైలం అన్నారు. ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో రాధారాణికి వినతి అందజేశారు. వార్డులో లో ఓల్టేజ్ కారణంగా విద్యుత్ సక్రమంగా సరఫరా కావడంలేదని వినతిలో విన్నవించారు. లో వోల్టేజీ సమస్యను అధిగమించేలా మరో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు వార్డులో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దాదాపు రెండు నెలలుగా మిషన్ భగీరథ నీటి సరఫరా లేదని పేర్కొన్నారు. కొంతకాలంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. క్రమంగా నీటి సరఫరా లేకపోవడంతో దూర ప్రాంతాల్లో ఉన్న తాగునీటి వనరుల్ని ఆశ్రయించాల్సి వస్తుందని చెప్పారు. చాలీచాలని నీటి సరఫరా తీరులో సంబంధిత అధికారులు లోపాలు గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ప్రజల ప్రధాన ప్రాథమిక అవసరం తాగు నీరేనని అన్నారు. తాగునీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజా అవసరాల దృష్ట్యా సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని కోరారు.




# పౌష్టికాహారం.. చదువుకు బలం

దామరగిద్ద ఎంపీయూపీఎస్‌లో అల్పాహార పథకం ప్రారంభం





**చేవెళ్ల ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**విద్యార్థులకు ఉదయాన్నే పౌష్టికాహారం అందితే ఆరోగ్యంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, అందుకే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని వార్డు కౌన్సిలర్ నర్సింలు తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డు ఎంపీయూపీఎస్ పాఠశాలలో సోమవారం అల్పాహార పథకాన్ని ఆయన, గ్రామ పెద్ద ప్రతాప్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వసంతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల ఆరోగ్యం, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన మెనూను పాటిస్తూ.. పరిశుభ్రమైన వాతావరణంలో ప్రతిరోజూ నాణ్యమైన అల్పాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీ, ఆంజనేయులు, సుమజలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో 8ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం




**తలకొండపల్లి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో 5ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో నూతనంగా 8 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను రాజేంద్రనగర్ ఎస్.ఈ డి.శ్రీరామ్ మోహన్ చేతులు మీదుగా సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ 8ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో తలకొండపల్లి,చీపునూంతల,బదనాపూర్,సూర్య తండా,హర్యానాయక్ తండా గ్రామాల రైతులకు మరియు గృహ వినియోగదారులకు నాణ్యమైన,అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఈ గోపాలకృష్ణ,ప్రొటెక్షన్ డిఈ టి.భాస్కర్ రావు,లైన్స్ డిఈ చంద్రశేఖర్,ఆమనగల్ ఏడిఈ బాలకృష్ణ,తలకొండపల్లి ఏఈ విజయ్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో పేదల ప్లాట్ల కోసం ఎమ్మార్వోకు వినతి



**తలకొండపల్లి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 6,7 లో గల ప్లాట్లను పేదలకు వెంటనే మంజూరు చేయాలని మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్ కుమార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల బీజేపీ అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి శాణమోని పాండు తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాణమోని పాండు మాట్లాడుతూ....30 ఏళ్ల క్రితం ఎస్సీ,బీసీ పేదలకు పట్టాలు ఇచ్చినా ఇప్పటివరకు భూమి చూపలేదని,ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. పట్టాలు ఉన్న లబ్ధిదారులకు వెంటనే భూమిని మంజూరు చేయాలని,లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరికాంత్,సూర్య నాయక్,పోతుగంటి మహేష్,ఆర్య నాయక్,శేఖర్ గౌడ్,గణేష్,కిరణ్,తుమ్మ శీను,సురేష్,మహేష్,చందు,రాకేష్,శివ,సోమ్లా,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుని ఎర్రవల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

అధ్యక్షుడిగా హరిజన్ మహేందర్ ఎన్నిక
సెప్టెంబర్ 9న 'చలో వరంగల్' జయప్రదం చేయాలి
చేవెళ్ల మండల ఇంచార్జ్ బ్యాతల శివశంకర్ మాదిగ



**చేవెళ్ల ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల ఇన్‌చార్జ్ బ్యాతల శివశంకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా హరిజన్ మహేందర్, అధికార ప్రతినిధిగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, ఉపాధ్యక్షుడిగా మల్లేష్, కార్యదర్శులుగా రాజేష్, మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న నూతన మండల కమిటీల జాతీయ సమావేశం 'చలో వరంగల్'ను విజయవంతం చేయాలని శివశంకర్ మాదిగ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్‌కుమార్ మాదిగ, చందు మాదిగ, రాజు మాదిగ, శివయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తత తో నేరాల నివారణ సాధ్యం: షీ టీం ఇంచార్జ్ నర్సిములు

మహిళల భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**పరిగి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు పరిగి షీ టీం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇన్‌చార్జి నర్సిములు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, అత్యవసర సహాయ నంబర్లు 112, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాధాన్యత, బాల్య వివాహాల నిరోధం కోసం 1098 సేవలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ అలాగే ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. నేటి సమాజంలో యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించిన షీ టీం సిబ్బంది, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా షీ టీంను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించిన ఏడిఏ



**కొడంగల్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి న్యూస్** :కొడంగల్ మండల కేంద్రంలోని వైష్ణవి ఏజెన్సీస్, రాఘవేంద్ర ఫర్టిలైజర్ తదితర ఎరువుల దుకాణాలను ఏడిఏ బి వెంకటేశం తనిఖీ చేసి, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ధరలు, బిల్లులను పరిశీలించినారు . రైతులకు నాణ్యమైన ఎరువులను ప్రభుత్వ నిర్దేశిత ధరలకు మాత్రమే విక్రయించాలని, తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. అనంతరం డివిజన్ ఆఫీస్ లో కొడంగల్ మండల ఫర్టిలైజర్ డీలర్స్ సమావేశం నిర్వహించారు రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే సంబంధిత డీలర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొడంగల్ మండల ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ షాప్ యజమానులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

యెన్కెపల్లి కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కౌన్సిలర్ మల్లేష్



**మొయినాబాద్ : ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కౌన్సిలర్ మల్లేష్ అర్హులైన వృద్ధులు, వికలాంగులు, ఇతర పింఛన్ లబ్ధిదారులు ప్రభుత్వ పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని వారు, కొత్తగా పింఛన్‌కు అర్హత పొందిన వారు తమ వివరాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అజీజ్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మల్లేష్ కోరారు. అర్హులైన వారు అవసరమైన ధ్రువపత్రాలతో మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పింఛన్ పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తు చేయకుండా ఎవరూ వెనుకబడిపోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియపై సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించాలని మల్లేష్ సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు



ఫీజు బకాయి – బీజేపీ లడాయి పేరుతో చేపట్టిన బీజేపీ రెండ్రోజుల నిరాహార దీక్షలో పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీర్తిరెడ్డి
సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో స్టేట్ ప్రెసిడెంట్ రాంచందర్ రావు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన కీర్తిరెడ్డి
రాంచందర్ రావు దీక్షకు సంఘీభావం తెలిపిన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యే, ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

# విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మల తొలగింపు



**బోయిన్ పల్లి, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి):** సంజీవయ్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ సమీపంలో విద్యుత్ తీగలకు ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను అధికారులు తొలగించారు. భారీ గాలులకు తీగల నుంచి స్పార్క్స్ రావడంతో కాలనీ వాసులు మాజీ కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.ఆయన వెంటనే అధికారులతో మాట్లాడటంతో చెట్ల కొమ్మలను తొలగించి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీ వాసులు మహేశ్వర్‌రెడ్డితో పాటు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కంటోన్మెంట్‌లో రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్ల ఆమోదం




**బోయిన్ పల్లి, ఆగస్టు 24.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రూ.9 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు టెండర్లను ఆమోదించినట్లు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ తెలిపారు. త్వరలోనే వివిధ వార్డుల్లో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రూ.3 కోట్లతో సీసీ రోడ్లు, రూ.3 కోట్లతో భూగర్భ డ్రైనేజీ, మరో రూ.3 కోట్లతో పార్కులు, ట్రాఫిక్ జంక్షన్లు, ఫుట్‌పాత్‌లు, డివైడర్ల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు.ఎలివేటెడ్ కారిడార్ కోసం కంటోన్మెంట్ భూములు బదలాయించినందుకు లభించిన రూ.303 కోట్ల పరిహారానికి అదనంగా మరో రూ.35 కోట్లు, అలాగే బోర్డుకు మరో రూ.20 కోట్లు రానున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 15--20 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కోరారు.

# మిత్ర హిల్స్ పార్క్ ని అమ్మవద్దు అని

వినూత్నంగా చేవెళ్ల ఎంపీ నిరసన



**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** హైదర్ నగర్ డివిజన్ లోని మిత్ర హిల్స్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ భూమిని కాలనీ వాసులు పార్క్ లాగా ఉపయోగిస్తున్నారు.కానీ ఆ ప్రభుత్వ భూమిని వేలంపాట ద్వారా విక్రయించాలి అని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి వినూత్నంగా నిరసన తెలుపుతూ కింద పడుకొని మా అందరిని బొంద పెట్టి మీరు ఈ ప్రభుత్వ భూమిని వేలంవేసి అమ్ముకోండి అని విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్,ఓబీసీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు సీతారామ రాజు, బిజెపి హైదర్ నగర్ డివిజన్ నాయకులూ, మిత్ర హిల్స్ సొసైటీ ప్రెసిడెంట్ సుధాకర రెడ్డి,సొసైటీ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు అందరూ పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ హైదర్ నగర్ డివిజన్ నాయకులు కూడా ఈ ధర్నా లో పాల్గొని కాలనీ వాసులకు మద్దతు తెలిపారు.

# చిన్నశంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఐదవ వార్డు కౌన్సిలర్ భానూరు కృష్ణ ప్రత్యేక పూజ..



**శంకర్ పల్లి: ఆగస్టు 24( ప్రజా జ్యోతి)** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు చిన్నశంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా ఐదవ వార్డు కౌన్సిలర్ భానూరి కృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉషా విజయ్ కుమార్, ఆలయ నిర్వాహకులు కలిసి అన్నదాన దాతకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

# మాచబొల్లారంలో మహిళ అదృశ్యం



**అల్వాల్ , ఆగస్టు 24 ప్రజా జ్యోతి** అల్వాల్ మాచబొల్లారంలో 52 ఏళ్ల మహిళ అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల ప్రకారం.. మాచబొల్లారంలోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వైట్ల ఈశ్వరి (52) ఈ నెల 24వ తేదీ తెల్లవారుజామున సుమారు 3.41 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు సీసీటీవీ దృశ్యాల్లో నమోదైంది.ఈ విషయాన్ని ఆమె కుమార్తె వైట్ల సత్యవీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో ఈశ్వరి ఎలాంటి సెల్‌ఫోన్ తీసుకెళ్లలేదని తెలిపారు. అప్పటికి నైటీ, తెల్లటి స్కార్ఫ్ ధరించి ఉన్నారని, అనంతరం దుస్తులు మార్చుకుని గులాబీ రంగు చీర ధరించి ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.అదృశ్యమైన మహిళ ఎత్తు సుమారు 5.2 నుంచి 5.4 అడుగులు, మధ్యస్థ తెలుపు వర్ణం, నలుపు--తెలుపు కలిసిన జుట్టు కలిగి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. మహిళను గుర్తించి సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు పోలీసులను కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి అదృశ్యమైన మహిళ ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే శ్రీగణేష్ స్వాగతం



**బోయిన్ పల్లి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోమవారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి సీఎంకు స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# పేదోడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**తలకొండపల్లి,ఆమనగల్లు ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.లబ్ధిదారులు కటికర్ల నిర్మల,బండారి స్వప్న,గండికోట రోజా కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,ఆమన్‌గల్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ...కల్వకుర్తి నియోజకవర్గంలో పేదవాడి సొంతింటి కల నెరవేరే వరకు ఇందిరమ్మ ఇళ్ల యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుందన్నారు.గూడు లేని ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబానికి చివరి లబ్ధిదారుని వరకు గౌరవప్రదమైన సొంతింటిని అందించే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.పేదల సొంతింటి కలలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే వందల ఇళ్లు పూర్తై గృహప్రవేశాలు చేశారని, మిగిలిన ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు.సెప్టెంబర్ 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని గుర్తుచేశారు. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించిన ప్రభుత్వం, ఇప్పుడు హైదరాబాద్ తో పాటు పట్టణ ప్రాంతాల పేదల సొంతింటి కలను కూడా నిజం చేయబోతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సనమోని సత్యం, ఉపసర్పంచ్ రవీంద్ర, పంచాయితీ కార్యదర్శి కాటమయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, నాయకులు వెంకట్ రెడ్డి, పర్వతాలు, వగ్గ మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఫరీద్, హీరా సింగ్, గ్రామస్తులు బండారి సత్తయ్య, చింతకింది కృష్ణయ్య, ఆమనగంటి నర్సింహ, బోడిగల రాంబాబు, ఆమనగంటి నరేందర్, కాటమోని రామకృష్ణ, దేరంగుల రాజు, కొండల్ రెడ్డి, రాఘవేందర్, దేవరశెట్టి మహేష్, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమి కొనేటట్టు లేదు..! ఏమి తినేటట్టు లేదు..

**ఆకాశాన్నంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు..!**

**కిలో 60 రూపాయలు దాటుతున్న చక్కర..!**

**ఆదాయం తక్కువ.. వ్యయం ఎక్కువైతే ఎలా అని ప్రశ్నిస్తున్న మధ్యతరగతి ప్రజలు**





**తలకొండపల్లి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** రెక్కాడితే డొక్కాడుతుందో లేదో తెలియదు కానీ.. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరలను చూస్తే మాత్రం రెక్కా డొక్కా రెండో ఆడకపోవడం ఖాయంగా కనిపిస్తుంది...! తిండి తినాలంటే వస్తువులు కావాలి.. ఆ వస్తువులను కొనుగోలు చేయాలంటే డబ్బు కావాలి.. అంత డబ్బు పెట్టి కొనుగోలు చేసి తినే శక్తి తమకు లేకుండా పోతుందని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు. రోజురోజుకు పలు రకాల నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానందుతున్నాయని, ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదని బాధపడుతున్నారు. చాలీచాలని సంపాదనతో పెరుగుతున్న ధరలను ఎలా తట్టుకోవాలని మదన పడుతున్నారు. కొనబోతే కొలిమి అన్న చందంగా తమ పరిస్థితి తయారయిందని పేర్కొంటున్నారు. ప్రతిరోజు అవసరమయ్యే కూరగాయలు మొదలుకొని పప్పు దినుసులు, బియ్యం, పెట్రోల్ ధరల వరకు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలకు బ్రేకులు లేకుండా పెరుగుతుండడంతో అనేక రకాల వస్తువుల కొనుగోలుకు తాము బ్రేకులు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని చింతిస్తున్నారు.

**ఏమి కొనేటట్టు లేదు.. ఏమి తినేటట్టు లేదు..!**

మార్కెట్లో ప్రస్తుతం నిత్యవసర సరుకులతో పాటు ప్రతి వస్తువు యొక్క ధరలు పెరిగిపోతుండడంతో అంతంత మాత్రమే సాగుతున్న సంసారాలను ఎలా ఈడ్చుకు రావాలో అర్థం కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడబెట్టడం దేవుడెరుగుని, ఆదాయ వ్యాయాలకు పొంతన లేకుండా పోతుందని అంటున్నారు. ధరలను చూసి చాలా వస్తువులను వదులుకోవాల్సి వస్తుందని, ఏది కొనాలన్నా భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నట్టుండి రేటు మార్కెట్లో పెంచడం వల్ల తమ కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. ధరల సమతుల్యత దెబ్బతింటే మధ్యతరగతి ప్రజల నడ్డి విరగడం ఖాయమని భావిస్తున్నారు. మార్కెట్లో ఏ సరుకును కొనాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన అవసరం ఏర్పడిందని అభిప్రాయపడుతున్నారు.

**ఆకుకూరలు మొదలుకొని అన్నిటికి రెక్కలు..!?**

ప్రస్తుతం అన్ని రకాల ఆకుకూరలతో పాటు కూరగాయలకు ధరలకు కూడా రెక్కలు వచ్చేశాయి. అలాగే వంటనూనె ధరలు కాస్లీ అయిపోయాయని, ఏం కొనాలన్నా బడ్జెట్ ని చూస్తే భయమేస్తుందని బాధపడుతున్నారు. ఉల్లిగడ్డ రేటు రోజురోజుకు పెరిగిపోతుందని, త్వరలో దాని రేటు సెంచరీ కావడం ఖాయమని భావిస్తున్నారు. ఆదాయానికి మించిన ధరలు నిత్యవసర సరుకులకు పెరగడంతో తాము పస్తులు ఉండాల్సిన పరిస్థితులు తలెత్తే ఆస్కారం ఉందని అంటున్నారు. మార్కెట్లో దళారుల పెత్తనం పెరగడం వల్ల రైతులకు కూడా పెద్దగా లాభం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరలను చూస్తుంటే రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గి ద్రవ్యల్బణం ఏర్పడే ఆస్కారం ఉందని పలువురు ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.!

**ప్రజల కొనుగోలు శక్తిని పట్టించుకోండి**

రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకులు సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ఉందని, ప్రజల యొక్క కొనుగోలు శక్తిని కూడా దృష్టిలో పెట్టుకుని మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని కోరుతున్నారు. ఇష్టానుసారంగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోతుంటే తాము బతికి బట్ట కట్టేది ఎలా అని నిలదీస్తున్నారు. మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులను నియంత్రించాల్సిన అధికార వ్యవస్థ, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న మరికొన్ని రోజుల్లో నిత్యవసర సరుకులు ధరలతో పాటు మరిన్ని వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పెట్రోల్ 120 రూపాయలకు చెరువులో ఉందని, అది కూడా పెరిగే ఆస్కారం లేకపోలేదని పేర్కొంటున్నారు. వంటగ్యాస్ ధర ఆల్రెడీ 1000 రూపాయల అయిందని, ప్రతినిత్యం నిత్యవసర సరుకులు లేనిదే సంసారం గడవదని, అలాంటి సరుకుల ధరలు అవకాశాన్నింటితే తాము ఎలా ముందుకు సాగేదని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సామాన్యుడికి అందుబాటులో ధరలు ఉండే విధంగా చూడాలని, ద్రవ్యోల్బణం ఏర్పడకుండా కట్టడి చేయాలని మెజార్టీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం -- ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్న వ్యవసాయ శాఖ





**బషీరాబాద్, ఆగస్టు 24, ప్రజా జ్యోతి:** ఎల్ నినో ప్రభావం కారణంగా సెప్టెంబర్ నెలలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ( ఐడి క్రాప్స్) ప్రోత్సహించేందుకు బషీరాబాద్ మండలంలో వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన కందులు, మినుములు మరియు పెసర విత్తనాలను అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమాన్ని తాండూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు ( ఏడిఏ) అరుణ, మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ ఓ) అనిత వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ ఎస్) సమన్వయంతో నిర్వహించారు.రైతులకుఅందుబాటులో ఉన్న విత్తనాలుపంట రకం 4 కిలోల బ్యాగ్ ధర
కందులు పిఆర్జి -176 రూపాయలు 400,
మినుములు,విబిఎన్-8రూపాయలు408,పెసర ఎంజిజి-385 రూపాయలు 304,విత్తనాలు అవసరమైన రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ,ను సంప్రదించి విత్తనాలుపొందవచ్చు.విత్తనాలు పొందేందుకు వచ్చే రైతులు పట్టా పాస్‌బుక్ మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగావెంటతీసుకురావాలని అధికారులు సూచించారు. వర్షాధార పరిస్థితుల్లో తక్కువ నీటి అవసరంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా వర్షపాతం లోటు వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని అధికారులు తెలిపారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ భూమి మరియు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

**ఎరువుల దుకాణాలను తనిఖీ**

తాండూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు అరుణ బషీరాబాద్ మండలంలోని పలు ఎరువుల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ల లైసెన్సులు, ఎరువుల నిల్వలు మరియు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డులు మరియు భౌతిక నిల్వలను ధృవీకరించారు.రైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు అందించాలని మరియు స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిత, ఐఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి



**బషీరాబాద్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోని జలాల్పూర్ గ్రామం వార్డు సభ్యులు కురువ నగేష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పి. రాజ వర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు శంకరప్ప మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ జై వీర్ లాల్ మరుపల్లి సర్పంచ్ నరేష్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఘనంగా శాలువా పూలమాలతో వారిని సన్మానించారు, ఈ సందర్భంలో ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో ఇందిరమ్మ లబ్ధిదారుడు కురువ నగేష్ మాట్లాడుతూ గూడు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా మాకు ఇల్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు తాండూరులో కాంగ్రెస్ బీఎల్‌ఏల సమీక్షా సమావేశం

వెల్లడించిన సర్ కన్వీనర్ పురుషోత్తం రావు



**తాండూరు ఆగస్టు 24 ప్రజా జ్యోతి :-** ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు పూర్తి చేసిన సర్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ ల సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తాండూరు నియోజకవర్గ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు ఒక ప్రకటనలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం అలాగే తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారసింగ్, సర్ ప్రక్రియ పరిశీలకులు జగదీశ్వర్ రావు, వినయ్ రెడ్డి ల సమక్షంలో నేడు పట్టణ శివారులోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ అంతారం రోడ్ మార్గంలో సర్ ఫేస్ -2 ప్రక్రియలో భాగంగా తాండూర్ నియోజకవర్గ పరిధిలోని 269 బూత్‌ల(పోలింగ్ స్టేషన్స్ )బీఎల్‌ఏలతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇట్టి కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు,బీఎల్‌ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, చైర్మన్‌లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు,పార్టీ నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అవకాశాలు


ఇజారా చిట్టంపల్లిలో ఎస్‌బీఐ ఆర్‌సెటి అవగాహన సదస్సు



**మోమిన్‌పేట్: ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** గ్రామీణ నిరుద్యోగ యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్‌బీఐ ఆర్‌సెటి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఇజారా చిట్టంపల్లి తండాలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ వందన విజయ్ మాట్లాడుతూ యువత, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎస్‌బీఐ ఆర్‌సెటి డైరెక్టర్ మహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 7 నుంచి సీసీటీవీ ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌పై ఉచిత శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి, ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందించడంతో పాటు బ్యాంకు రుణాల ద్వారా స్వయం ఉపాధికి సహకరిస్తామని చెప్పారు. మహిళలకు కుట్టు, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ తదితర కోర్సుల్లోనూ ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణపై తండా యువత, మహిళలు విశేష ఆసక్తి కనబరిచారు. ఆసక్తి ఉన్న వారు 7981951167 నంబర్‌ను సంప్రదించవచ్చు.

## రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** జిల్లాలో చేపడుతున్న భూముల రీ సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండలాల వారీగా రీ సర్వే పురోగతి, భూ రికార్డుల పరిశీలన, పెండింగ్ అంశాలపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, రైతులు, భూ యజమానులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ సర్వేలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటిస్తూ భూ రికార్డులను సక్రమంగా నమోదు చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి రీ సర్వే పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, డీఆర్వో స్వర్ణలత, ఆర్డీవో వాసుచంద్ర, డిప్యూటీ కలెక్టర్ పూజ, ఏడీ సర్వే ల్యాండ్ మధుసూదన్, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వంతెనపై ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా!

గోతులుగా మారిన తాండూరు రైల్వే వంతెన
మట్టితో తాత్కాలిక మరమ్మత్తులు
వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు





**తాండూరు ఆగస్టు 24, ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని బస్‌స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే వంతెనపై రహదారి గోతులమయంగా మారడం తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వంతెనపై పలుచోట్ల పెద్ద గోతులు ఏర్పడి, వర్షం కురిసిన సమయంలో గోతుల్లో నీరు నిలవడంతో అవి కనిపించక వాహనదా రులు ప్రమాదాలకుగురయ్యే పరిస్థితి నెలకొంది.గోతులు ఏర్పడిన ప్రాంతాల్లో సంబం ధిత అధికారులు మట్టితో తాత్కాలికంగా పూడ్చివే యడం మినహా శాశ్వత మరమ్మత్తులు చేపట్టకపో వడంపై స్థానికులు, వాహన దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మట్టి కూడా వర్షానికి కొట్టుకుపోవడంతో సమస్య మళ్లీ మొదటికి వస్తోందని చెబుతున్నారు. ఈ రైల్వే వంతెన మీదుగా ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారి దెబ్బతినడంతో వాహనాలు గోతులను తప్పించేందుకు ఇరువైపులా వెళ్లాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గోతులు సరిగా కనిపించకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. వంతెనపై రహదారి దెబ్బతిన్న విషయం తెలిసినప్పటికీ అధికారులు తాత్కాలిక చర్యలకే పరిమితం కావడం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి రాకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. వంతెనపై ఏర్పడిన గోతులను పూర్తిస్థాయిలో తొలగించి, నాణ్యమైన రహదారి పనులు చేపట్టి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వాహనదారులు, స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితులను ముందుగానే గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# దివ్యాంగుల గోడు పట్టించుకోరా

సదరం సర్టిఫికెట్ కోసం తీవ్ర ఇబ్బందులు
కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య



**తాండూరు ఆగస్టు 24 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దివంగుల గుర్తింపు పత్రాలను జారీ చేసే సదరం సర్టిఫికెట్ల కోసం జిల్లాలోని రుద్రారం,కొడంగల్, కోకట్,యాలాల గ్రామాలకు సంబంధించిన వికలాంగులు సదరం క్యాంపు సర్టిఫికెట్ల కోసం వికలాంగులు పడిగాపులు కాస్తున్న పట్టించుకోరా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం రోజు తాండూరు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్లయ్య మాట్లాడుతూ తాండూరు పట్టణం లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ల కోసం దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని గుర్తు చేశారు. సదరం క్యాంపుకు హాజరు కావడం కోసం సరైన సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నరని చెప్పారు. సంబంధిత అధికారులకు దివ్యంగులు ఫోన్ చేసినా కూడా దివ్యాంగులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు.సంబంధిత జిల్లా అధికారులు దివ్యాంగులకు ప్రణాళిక బద్ధంగా క్యాంపులకు సంబంధించిన పూర్తి వివరాలు సూచిక బోర్డుపై తెలియజేయాలనీ డిమాండ్ చేశారు. దివ్యాంగులపై జిల్లా హాస్పిటల్ లో వివక్ష చూపిస్తూ అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తాండూర్ జిల్లా హాస్పిటల్ ముందు దివ్యాంగులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# సీతాఫల్ టెండర్‌లో చిల్లా గోపాల్ హవా

రూ.22.32 లక్షలకు రెండు సెక్షన్ల పరిధిని కైవసం



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సీతాఫల్ టెండర్లలో కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చిల్లా గోపాల్ సత్తా చాటారు. తీవ్ర పోటీ మధ్య పరిగి, కొడంగల్ సెక్షన్లకు చెందిన రెండు టెండర్లను ఆయన దక్కించుకున్నారు. పరిగి సెక్షన్ సీతాఫల్ టెండర్‌ను రూ.18.52 లక్షలకు, కొడంగల్ సెక్షన్ టెండర్‌ను రూ.3.80 లక్షలకు కైవసం చేసుకున్నారు. దీంతో రెండు సెక్షన్లకు కలిపి మొత్తం రూ.22.32 లక్షల విలువైన టెండర్లు చిల్లా గోపాల్ సొంతమయ్యాయి. జిల్లా అటవీశాఖ అధికారి విశాల్ బత్తుల ఆధ్వర్యంలో అధికారులు నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ నిర్వహించగా పలువురు గ్రామస్తులు, వ్యాపారులు పోటీలో పాల్గొన్నారు. రెండు సెక్షన్లను ఒకే వ్యక్తి దక్కించుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అనంతసాగర్ గ్రామస్థులతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు చిల్లా గోపాల్‌ను అభినందించారు. కార్యక్రమంలో వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి కె. శ్యాం కుమార్, పరిగి రేంజ్ అధికారి జి ప్రతిమ, కొడంగల్ ఎఫ్ఆర్ఓ బి.విజయకుమార్, వికారాబాద్ డిఆర్ఓ నాగేశ్వర్ రావు, ఎఫ్ ఎస్ ఓ పిరియార్ నాయక్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 275 మంది బి ఎల్ ఏ లకు సర్ ఫేస్-2 శిక్షణ కార్యక్రమం

పాల్గొన్న డిసిసి అధ్యక్షులు, నాయకులు




**కొడంగల్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి న్యూస్ :**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమగ్ర ఓటరు జాబితా సవరణ సార్ ఫేస్ -2 కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ ఎనుముల తిరుపతి రెడ్డి గారి ఆదేశాల మేరకు, కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో సర్ ఫేస్ ూ×= -2 శిక్షణ మరియు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం కొడంగల్ మున్సిపల్ చైర్మన్‌నందారం ప్రశాంత్ గుప్తా అధ్యక్షతన, కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో 275 మంది బూత్ లెవెల్ ఏజెంట్లకు (దీూాలకు) సోమవారం కొడంగల్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సర్ ఫేజ్ -2పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పరిగి శాసనసభ్యులు, ూ×= ట్రైనింగ్ కమిటీ చైర్మన్ శ్రీ రామ్మోహన్ రెడ్డి , వికారాబాద్ జిల్లా ఀజజ అధ్యక్షులు శ్రీ ధారా సింగ్, నారాయణపేట జిల్లా ఀజజ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమంలో అసెంబ్లీ ూ×= కోఆర్డినేటర్ శ్రీ మాణిక్యం మల్లేష్ యాదవ్ గారు బి ఎల్ ఏ లకు సర్ పేజ్ 2 ప్రక్రియ, ఓటరు జాబితా పరిశీలన, అర్హులైన ఓటర్ల గుర్తింపు, అవసరమైన వివరాల సేకరణ, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి , కొడంగల్ టౌన్ అధ్యక్షులు శ్రీ అబ్దుల్ నయీం, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు శ్రీ వెంకట్రావు , దుద్యాల్ మండల అధ్యక్షులు శ్రీ అవుటి శేఖర్ , బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులు శ్రీ నరసింహులు గౌడ్ , కోస్గి మండల అధ్యక్షులు శ్రీ రఘువర్ధన్ రెడ్డి , కోస్గి టౌన్ అధ్యక్షులు శ్రీ రాములు , మద్దూర్ టౌన్ అధ్యక్షులు శ్రీ వెంకట రాములు , మద్దూర్ మండల అధ్యక్షులు శ్రీ పి. బాలప్ప , గుండుమల్ మండల అధ్యక్షులు శ్రీ విక్రమ్ రెడ్డి , కొత్తపల్లి మండల అధ్యక్షులు శ్రీ మహేందర్ రెడ్డి మరియు కోస్గి మున్సిపల్ చైర్మన్ శ్రీ నాగులపల్లి నరేందర్ , మద్దూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శ్రీమతి సరస్వతి జనార్దన్ , కొడంగల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సర్ ఫెజ్ -2 కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా, ప్రతి బూత్‌లో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా దీూాలు సమర్థవంతంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అర్హులైన ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా – – ప్రతి బూత్‌లో సమర్థవంతమైన కార్యాచరణ" అనే లక్ష్యంతో సర్ ఫెజ్ -2ను విజయవంతం చేయాలని సూచించారు.

# నేరాల నియంత్రణపై ఎస్పీ స్నేహమేహ్రా ప్రత్యేక దృష్టి

డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వార్షిక తనిఖీ





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24( ప్రజా జ్యోతి):** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, సోమవారం వికారాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ పరిశుభ్రత, పచ్చదనాన్ని కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించి పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టు కేసులు, వారెంట్లపై సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తును నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని, శాస్త్రీయ ఆధారాల సేకరణతో పాటు సీసీటీఎన్ఎస్, ఈ- సాక్ష వంటి సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, బీట్ పోలీసింగ్, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు. దొంగతనాలు, మహిళలు-బాలికలపై నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వికారాబాద్ పట్టణ ట్రాఫిక్ పరిస్థితిపై కూడా సమీక్షించిన ఎస్పీ ప్రధాన కూడళ్లు, మార్కెట్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. అనంతరం డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో ఎస్పీ మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ అంజయ్య, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


# ఊటకుంట కట్ట మైసమ్మ గుడి స్లాబ్ పనులకు శ్రీకారం




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 24 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని ఊటకుంట కట్ట మైసమ్మ ఆలయ స్లాబ్ నిర్మాణ పనులను సోమవారం గ్రామ ప్రజలు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని,గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు.గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పాడిపశు వులు ఆరోగ్యంగా ఉండాలని,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పెద్దలు ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలోని దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.హిందూ ధర్మ పరిరక్షణతో పాటు గ్రామంలో ఐక్యత,సోదరభావం కొనసాగించేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బి.శ్రీనివాసులు,జిల్లా కార్యవర్గ సభ్యులు బంధ్యయ్య,రాజశేఖర్,చౌడాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, గ్రామ పెద్దలు పాల నరసింహులు, ఎరుకలి కృష్ణయ్య, యాదయ్య,పెంటయ్య,బోయిని యాదయ్య,బోయిని నర్సింలు,కటారి జంగయ్య, కటారి రాములు, కటారి కృష్ణయ్య, కల్మన్‌కల్ అంజయ్య, కుంటి సిద్దు, బ్యాగరి నరేష్, బ్యాగరి యాదయ్య,బోయిని బాలరాజ్,సన్నాసి కృష్ణయ్య,బి.వెంకటేష్,గూడెం మల్లయ్య,ఎరుకల యాదయ్య,ప్రవీణ్,బొర్ర రమేష్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ పూర్ ఆలయంలో నీటి రాజకీయం -

ఎమ్మెల్యే నిధులకు అడ్డుపడుతున్న ఆలయ కమిటీ?
ఏకాంబరి జాతరకు తాగునీటి కష్టాలు - భక్తుల ఇబ్బందులు పట్టని కమిటీ చైర్మన్





**బషీరాబాద్ ఆగస్టు 24 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇస్మాయిల్ పూర్ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయంలో ఏటా జరిగే భారీ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుండి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు.ఈ నేపథ్యంలో భక్తులకు, గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు స్థానిక గౌరవ ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకొని, గత నెలలోనే ఆలయం వద్ద ప్రత్యామ్నాయ నీటి వనరు ఏర్పాటుకు ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరుచేశారు. అయితే ఎమ్మెల్యే మంజూరు చేసిన నిధులతో పనులు చేపట్టకుండా, ఏదో ఒక సాకుతో ఆలయ కమిటీ సభ్యులు మరియు చైర్మన్ అడ్డుపడుతూ, కావాలనే పనులను జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనివల్ల రాబోయే జాతర సమయంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఇచ్చిన నిధులకు చెక్ పెట్టడం ఎంతవరకు సమంజసమని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు